RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 134 బుధవారం, మార్చి 12 2025, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## నిరుద్యోగ యువతకు రూ.3 లక్షలు సాయం




**హైదరాబాద్,మార్చి11:** వీరనారి ఐలమ్మ యూనివర్శిటీని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత భవనాలను రెన్నోవేషన్ చేస్తున్నామని అన్నారు.

వివరాలు 2లో

# పునర్విభజనతో ఎపి, తెలంగాణలో 8 లోక్‌సభ సీట్లు గల్లంతు

- జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలకు నష్టం
- తెలుగు రాష్ట్రాలు 8 లోక్‌సభ సీట్లు కోల్పోతాయి: కాంగ్రెస్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,మార్చి11:** పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మంగళవారం స్పందిస్తూ. కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు జరిపిన, మొత్తం సంతానోత్పత్తి రేట్లను తగ్గించిన రాష్ట్రాలను ఆ ప్రక్రియ 'శిక్షించడమే' అవుతుందని వ్యాఖ్యానించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్‌లో తొమ్మిది రాష్ట్రాల సంగతిని ప్రధానంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టిన పక్షంలో ఆ తొమ్మిది రాష్ట్రాలు ఒక్కొక్కటి ఒకటి నుంచి ఎనిమిది వరకు లోక్‌సభ సీట్లను నష్టపోవచ్చునని, కానీ ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు 11, 10 సీట్లను అధికంగా పొందగలవని ఆయన తెలిపారు. 'సీట్లు నష్టపోయే రాష్ట్రాలు తమిళనాడు (8), కేరళ (8), ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో (8), ఒడిశా (3), పశ్చిమ బెంగాల్ (4), కర్నాటక (2), హిమాచల్ ప్రదేశ్ (1), ఉత్తరాఖండ్ (1). కాగా, అస్సాం, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర ఏ సీటునూ నష్టపోవడం లేదా అధికంగా పొందడం జరగదు' అని ఆయన వివరించారు. 'లబ్ధి పొందే రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్ (11), బీహార్ (10), రాజస్థాన్ (6), మధ్య ప్రదేశ్ (4), ఝార?ండ్ (1), హర్యానా (1), గుజరాత్ (1), ఢిల్లీ (1), చండీగఢ్ (1)' అని రమేష్ తెలియజేశారు. ఆయన తన వాదనకు సమర్థనగా ఇద్దరు పండితులు

వివరాలు 2లో

## నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం

- అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
- ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం
- బీఆర్‌ఎస్‌ఎల్పీలో సమావేశంలో కెసిఆర్ కీలక ఆదేశాలు



**/హైదరాబాద్,మార్చి11:** బీఆర్‌ఎస్ అధినే త, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్‌ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి.

వివరాలు 2లో

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



వివరాలు 2లో

## శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

5కోట్ల నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు




**/హైదరాబాద్,మార్చి11:** శ్రీచైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు వరుసగా రెండోరోజూ కొనసాగాయి. మాదాపూర్ లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు

వివరాలు 2లో

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

- రోబోలను రంగంలోకి దింపిన అధికారులు

**/నాగర్‌కర్నూలు,మార్చి11:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ



ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని

వివరాలు 2లో

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

- దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన
- గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
- కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ములుగు,మార్చి11:** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50



లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ

వివరాలు 2లో

## రెండునెలల్లో ట్రిపుల్ఆర్‌కు అనుమతులు

- కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి11:** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి –

వివరాలు 2లో

## ఆ పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి: పొన్నం




**/హైదరాబాద్,మార్చి11:** భవిష్యత్‌లో సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి పేరు తీసుకురావడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేదని, ఇప్పుడు నెలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఫీల్డ్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుందని ఆయన అన్నారు. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ

వివరాలు 2లో



వివరాలు 2లో

## హామీలు అమలు కావని తెలంగాణ సిఎం అంగీకరించారు

- కర్ణాటక అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చర్చ

# నిరుద్యోగ యువతకు రూ.3 లక్షలు సాయం

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రక్షాలనలో భాగంగా యూనివర్సిటీ ప్రధాన ద్వారం సుందరీకరిస్తున్నామని, ప్రధాన ద్వారం సుందరీకరణకు రూ. 520 కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులను నిరుద్యోగ యువతకు కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని వెల్లడించారు. రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభం కానుందని అన్నారు. ఎస్సి,ఎస్టి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు%ా%స్వయం ఉపాధి కింద రూ.3 లక్షలు తగ్గకుండా ఆర్థిక సాయం అందుతుందని, ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 5 వరకు అప్లికేషన్ ప్రాసెస్ జరిపి, మే 31 లోగా సెలెక్షన్ ప్రాసెస్ పూర్తి చేస్తామని తెలియజేశారు. జూన్ 2 న సెలెక్ట్ అయన వారికి లెటర్స్ ఇస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

/హైదరాబాద్,మార్చి11: ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

## శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎపి, తెలంగాణతో పాటు 10 ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. లావాదేవీల సాఫ్ట్‌వేర్‌ను ఐటీ అధికారులు పరిశీలించారు. శ్రీచైతన్య కాలేజీల ట్యాక్స్ చెల్లింపులపై ఐటీ ఆరా తీస్తోంది. 2020లోనూ శ్రీచైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతంలోనూ రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నవిషయం విదితమే. దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రషీదులు ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు.

# లెక్చరర్లకు నేడు నియామకపత్రాలు

**- రవీంద్రభారతిలో అందించనున్న సిఎం రేవంత్**

/హైదరాబాద్,మార్చి11: జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి మార్చి 12న బుధవారం నియామక పత్రాలు ఇవ్వనున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు 1,292 మంది, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు 240 మందిని ఇటీవల టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. కొత్తగా నియమితులైన లెక్చరర్లకు విద్యా శాఖ విధానాలు, బోధన పద్ధతులపై శిక్షణ ఇచ్చి కాలేజీల్లో పోస్టింగులు ఇవ్వనున్నట్లు విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు.

# రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి – చౌటుప్పల్ వరకు ఆర్‌ఆర్‌ఆర్ టెండర్ల పక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# పునర్విభజనతో ఎపి, తెలంగాణలో 8 లోక్‌సభ సీట్లు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

మిలన్ వైష్ణవ్, జేమీ హింట్సన్ 2001, 2011 జనాభా లెక్కల సేకరణ డేటాను ఉపయోగించి 2019 మార్చిలో చేసిన విశ్లేషణను ఉటంకించారు.2026లో జనాభా అంచనాను ఉపయోగించినట్లయితే సీట్ల పంపిణీకి ఏమి జరుగుతుందో అది వెల్లడించింది. 'సీట్లను నష్టపోయే రాష్ట్రాలు జాతీయ లక్ష్మైన కుటుంబ నియంత్రణలో విజయం సాధించడం, మొత్తం సంతానోత్పత్తి రేట్లను తగ్గించడం కారణంగా ఆ ప్రభావానికి గురవుతాయి. అవి అందు కోసం శిక్షకు గురవుతాయి' అని రమేష్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. లోక్‌సభ సీట్ల పునర్విభజన ప్రక్రియపై 'రాజీలేని పోరు' సాగించేందుకు తమిళనాడుతో చేతులు కలపా లని, సంయుక్త కార్యాచరణ కమిటీ

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించండి..

**మహాప్రభో.... దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించండి.**
**సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య డిమాండ్**

**మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి:**శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతుల పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ మాసంలో 1. ఆర్ ఎన్ ఆర్ 80 కేజీల బస్తా 2400రూ ధర ఉండేది ప్రస్తుతం ఆదర 1650 రూపాయలకు పడిపోవడం జరిగింది 2. బిపిటి 80 కేజీల బస్తాధర 2300 ప్రస్తుతం 1600 రూపాయలకు పడిపోయింది



3.బుడ్డలు 80కేజీ ల బస్తా గతంలో1800 రూపాయలు ప్రస్తుతం 1600 కి పడిపోయింది4.16కి 38 రకం 80 కేజీల బస్తా గతంలో 2100 ధర ఆధార ప్రస్తుతం 1400కి పడిపోయింది

రైతులు ఎండనక, వాననక ,పగలనకా, రేఇ అనకా ఆరుకాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పెట్టుబడికి తెచ్చినటువంటి అప్పులకు వడ్డీ లు కట్టలేక బ్యాంకులలో తెచ్చినటువంటి రుణాలు కట్టలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితులలో ఉన్నారన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఆశలతో ఉన్నారన్నారు ప్రస్తుతం వారి ఆశలు అడియాసలై ఆవిరైపోయాయి అన్నారు రైతులను మోసం చేస్తున్న దళారీలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు ఏ ప్రభుత్వాలు వచ్చినా రైతుల బతుకులు చిన్నాభిన్నమై పోవడం తప్ప రైతులను ఉద్ధరించినటువంటి ప్రభుత్వాలు ఏవి లేవన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు..

# భగవద్గీత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే పవిత్ర గ్రంథం

**భగవద్గీత విలువలు గల జీవన మార్గం**
**బాల్యం నుంచే భగవద్గీత చదవడం అలవర్చుకోండి:సత్తుపల్లి ఏసిపి రఘు**
**ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత విజేతలకు బహుమతులు.....**

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 11:**భగవద్గీత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే పవిత్ర గ్రంథం. విలువలతో కూడిన జీవన మార్గం. కనుక విద్యార్థి దశ నుంచే దీనిని చదవటం అలవర్చుకోవాలని సత్తుపల్లి ఏసిపి రఘు అన్నారు.ఇస్కాన్( ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్) ముంబై వారి ఆధ్వర్యంలో ఇటీవల సత్తుపల్లిలో విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను అందజేసి "వాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్" అంశంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు సోమవారం జవహర్ నగర్ శ్రీకృష్ణ మందిరంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏసీపీ రఘు, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు, ఇస్కాన్ ప్రతినిధి నరసింహ పూజ దాస్ అతిథులుగా పాల్గొన్నారు.సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలోదఏ సి పి రఘు మాట్లాడుతూ... బాల్యం నుంచే భగవద్గీత చదవడం వలన విద్యార్థులలో మానసికస్థైర్యము ,నైతిక విలువలు, ఆధ్యాత్మిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. తద్వారా భవిష్యత్తుకు బాటలు ఏర్పాటు చేసుకోవ చ్చని విద్యార్థులకు సూచించారు.ఎంఈఓ రాజేశ్వరరావు మాట్లాడు తూ భగవద్గీతలోని ప్రతి శ్లోకము విద్యార్థుల్లో క్రమశిక్షణ, అంకిత





భావం,సమయస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు జీవన విధానంలో, కష్ట సమయాలలో మనం సరి అయిన నిర్ణయాలు ఎలా తీసుకోవచ్చు అనేది భగవద్గీత చదవడం వలన తెలుస్తుంద న్నారు.ఇస్కాన్ ప్రతినిధి నరసింహ పూజ దాస్ మాట్లాడుతూ భగవద్గీత జీవన గ్రంథం అన్నారు. మానవాళి మనుగడ దశ, దిశను సూచించే గ్రంథం అని అన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తత్వాన్ని బోధించడం ద్వారా శాంతి స్థాపనకు కృషి జరుగుతుందన్నారు. వాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్ పై నిర్వహించిన పోటీలలో టాలెంట్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం, కే పి ఆర్ గౌతమ్ మోడల్ స్కూల్, మదర్ తెరిసా టెక్నో స్కూల్,వాణి విద్యాలయం, గీతాంజలి విద్యాల యం, త్రివేణి స్కూల్ లకు చెందిన 835 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో విజేత లుగా నిలిచిన వారికి అతిథులచే బహుమతులు, మిగిలిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు.శ్రీకృష్ణ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ అధ్యక్షులు కంచెటి రమేష్, సృజన సాహితి సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, ఆయా పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో విజేతలు జిల్లాస్థాయిలో కెపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్‌కు చెందిన అఫీఫా( ప్రథమ స్థానం),విశ్వశాంతి విద్యాలయం కు చెందిన లోహిత శ్రీ (3వ స్థానం), టాలెంట్ స్కూల్ కు చెందిన గీతిక (3వ స్థానం), వాణి విద్యాలయం కు చెందిన నాగ వర్షిత( 4 వ స్థానం), జోషిత్( 5వ స్థానం), మదర్ తెరిసా పాఠశాలకు చెందిన వర్షిని ( 5వ స్థానం) సాధించి అతిథులచే బహుమతులు అందుకున్నారు.


# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**మన ప్రజాప్రతినిది భద్రాద్రి కొత్తగూడెం:** మంగళవారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.కేసులు పెండింగ్ ఉండడానికి గల కారణాలను తెలుసుకున్నారు.ఎప్పటికప్పుడు కేసుల పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కేసులలోని ప్రతి విషయాన్ని ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని



సమావేశంలో పాల్గొన్న కోర్టు డ్యూటీ అధికారులకు తెలియజేసారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని హెచ్చరిం చారు. ఎన్.బి డబ్ల్యూ (నాన్ బెయిలబుల్ వారెంట్స్) జారీ విషయంలో అలసత్వం వహించచకుండా వ్యవహరించాలని



సూచించారు.నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు.ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల సలహాలు సూచనలతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి,ఎస్సైలు హారిక, హసీనా మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేసిన : వనపర్తి రెడ్ క్రాస్ సంస్థ

**50 కేజీ ధాన్య బస్తాని అందజేసిన పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి.**
**గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు బాధితురాలికి వచ్చేలా కృషి చేస్తాం: తాసిల్దార్ సరస్వతి గారు.**

**వనపర్తి జిల్లా11 మన ప్రజా ప్రతినిధి:**వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శనివారం నాడు జరిగిన విద్యుత్ ప్రమాదవశాత్తు నక్క అంజలమ్మ. పూరి గుడిసె దగ్గమైన విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ మెంబర్ అహ్మద్ వారి సంస్థకు సమాచారం ఇవ్వగా మంగళవారం ఉదయం రెడ్ క్రాస్ సంస్థ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు కాలి ధగ్గమైన గుడిసేని పరిశీలించి బాదిత కుటుంబ సభ్యులకు 5వేల రూ.విలువైన నిత్యవసరమూడి సరుకులను స్టీల్ సామాగ్రిని అందజేశారు. అనంతరం పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్



యుగంధర్ రెడ్డి గారు బాధితులకు 50కేజీ ల ధాన్య బస్తాని అందజేశారు.విద్యుత్ ప్రమాదవశాత్తు గుడిసె కాలిన విషయని బాధితులు సోమవారం మండల తాసిల్దార్ సరస్వతి గారికి దరఖాస్తు పెట్టగా ఆమె వెంటనే స్పందించి మంగళవారం ఉదయం ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం చెల్లించేలా చేస్తామని ధైర్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం



లో భాగంగా గ్రామంలో మొదటి ప్రాధాన్యత బాదిత కుటుంబాని కి ఇల్లు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో అల్వాల గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్, సువర్ణ జగన్మోహన్ రెడ్డి, మాలపల్లి రాజమహేందర్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ మాల పల్లి వెంకట్ రెడ్డి,గ్రామ పంచాయతీ సెక్రటరీ,నక్క కురుమూర్తి, జి.నరేందర్, ఎర్పుల బాలకృష్ణ, బాలరెడ్డి,తిమ్మారెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి.

## నీళ్లు ఇవ్వలేదు...ఎండిన పంటలకు నష్టపరిహామైన ఇవ్వండి





**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరాని రూ.20 వేల చొప్పున పంట నష్టపరిహారం రైతులకు అందించాలని యువజన నాయకులు నిమ్మ నిఖిల్ రెడ్డి అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. ఎండిపో యిన పంట పొలాల రైతంగానికి నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ష కాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసు కున్నారని అన్నారు.తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీటి పర్వతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ఇబ్బంది లు ఉండవని చెప్పిన నాయకులు ఇప్పుడు యాసంగికి నీళ్లు ఇవ్వడం లేదనిపేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ను పరామర్శించిన పోలీస్ కమిషనర్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ మల్లెల నరేష్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరామర్శించారు.మంగళవారం నగరంలోని ఆరోగ్య హాస్పిటల్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. స్దానిక పోలీసులు అందుబాటులో వుండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో భాగంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ సోమవారం రాత్రి సత్తుపల్లి బస్టాండులో అంతర్రాష్ట్ర దొంగను పట్టుకునే ప్రయత్నం చేయటంతో కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది.

ఈనేపథ్యంలో వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు.

## తిరుపతి రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో వాకర్స్‌తో ప్రత్యేక సమావేశం



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చిన్న గోవిందు గారి ఆధ్వర్యంలో వైకుంఠపురం ప్రాంతంలో వాకర్స్, వృద్ధులతో సమావేశం నిర్వహించారు.లి ఈ సందర్భంగా, స్థానిక వాకర్స్ మరియు వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల భద్రత కోసం అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచనలు ఇచ్చారు.అంతేకాక, ఉదయం మాదిరిగానే సాయంత్రం సమయంలో కూడా పరిశీలన చేయాలని స్థానిక ప్రజలు అభ్యర్థించగా, పోలీసులు దీనికి అంగీకారం తెలిపారు.టీ చిన్న గోవిందు ఇన్స్పెక్టర్, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్.

## పేద విద్యార్థిని కుటుంబానికి సాయం!



**కల్లూరు, మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 11** :కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన నామ అంజయ్య ఫిబ్రవరి నెల 20వ తారీఖున హార్ట్ ప్రాబ్లం వల్ల చనిపోవడం జరిగింది అంజయ్యకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు చిన్న కుమార్తె నామ పవిత్ర కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అంజయ్య కుటుంబానికి కొంత ఆర్థిక సహాయము తో పాటు 25 కేజీల రైస్ బ్యాగును కమిటీ అధ్యక్షులు కోలేకపోగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో:- పేరెంట్స్ కమిటీ కార్యదర్శి పి బాబురావు,ట్రెజరీ మరీదు,లాలు కమిటీ సభ్యులు బూరుగు నగేష్,ఖమ్మంపాటి ప్రకాష్, మరసకట్ల కిషోర్,కంచిపోగు నరసింహారావు,తేళ్లూరి జయదీప్,కట్టుకూరి నిర్మల, మేకల మధుప్రియ,మెరుగు శ్రీనివాసరావు, జంగం జయరాజు,ఎం రామారావు,ఏ కిరణ్, కే.అప్పారావు హనుమంతరావు, జి సురేష్ ,చిన్న కోరుకొండ గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కబ్జాకు గురైన చెరువుని కాపాడాలని







**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:**పెంచికల్ దిన్నె చెరువు ప్రక్కన చుట్ట పొలం ఉన్న వారు కబ్జా చెరువు ఆయకట్ట మొత్తం 152 ఎకరాలకి పైచిలుకు ఉంది ఇప్పుడు 70నుండి 80 ఎకరాలు కబ్జాకు గురి కావడం జరిగింది సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈకి,గతంలో ఉన్న ఎంఆర్ఓకి ఇప్పుడున్న ఎమ్మార్వోకి వినత పత్రం ఇవ్వడం జరిగింది హామీలు తప్ప సర్వే చేయకపోవడం విడ్డూరంగా ఉంది హుజూర్నగర్ కాంగ్రెస్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టి కి కూడా దీనిపై వివరణ ఇస్తాం తగిన న్యాయం చేయాలి పెంచికల్ దిన్నే గ్రామ చెరువుని తక్షణమే అధికారులు స్పందించి సర్వే చేసి కబ్జాకు గురైన చెరువుని కాపాడాలని నేరేడు చర్ల టిడిపిమండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్యడిమాండ్ చేయడం జరిగింది దీనిపై స్పందించకపోతే దేనికైనా సిద్ధమే అని ఘాటైన విమర్శలు అధికారుల పై చేయడం జరిగింది తక్షణమే స్పందించి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిరికొండ నాగయ్య యాడవల్లి వెంకట నర్సు,నరేష్

# అన్ని పార్టీలు బీసీలకు పెద్దపీట వేయడం పట్ల హర్షం

### బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య



**హైదరాబాద్( మన ప్రజాప్రతిని దినపత్రిక ):**మార్చి 20వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీ అభ్యర్థులకు అవకాశం కల్పించడం పట్ల బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో అనేక సంవత్సరాలుగా బీసీల ఐక్యత కోసం వివిధ మార్గాల్లో ఉద్యమాలు జరుగుతున్న ప్రస్తుత పరిస్థి తుల్లో బీసీల ఐక్యత కారణం గా బీసీ ఉద్యమాలు ఒక్కొక్కటి గా విజయం సాధిస్తు న్నాయని ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టడం బీసీ ల విజయంగా భావిస్తున్నా మని,గత ప్రభుత్వ 23% మాత్రమే స్థానిక సంస్థల్లో బీసీ లకు రిజర్వేషన్ కల్పించగా నేడు నలభై రెండు శాతం కల్పించేందుకు ప్రభుత్వ ముందుకు రావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మార్చి 20 తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలనే అన్ని పార్టీలు ఎంపిక చేయడం చారిత్రాత్మకమని, ఇదే ఐక్యతతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు ఐక్యంగా ముందుకు సాగుతూ కేంద్ర ప్రభుత్వం కూడా దేశ జనగణనలో కులగణన చేపట్టే వరకు మొక్కవోని ధైర్యంతో ఐక్యంగా ఉద్యమించాలని జనాభా నిష్పత్తిలో ఏఏ కులాల వారికి ఎంత జనాభా ఉన్నదో అంతే నిష్పత్తిలో విద్య వైద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో చట్టసభల్లోను రిజర్వేషన్ కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# నియమాకాలను వెంటనే నిలబదల చేయాలి



**మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక తుంగతుర్తి:**SC రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలబదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో తహసిల్దారి కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నిరసన దీక్ష కార్యక్రమాన్ని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య గారు బీసీ సంక్షేమ సంఘం తిరుమలగిరి మండలం నాయకులు పోరెల్ల లక్ష్మయ్య గారు ప్రారంభించారు ఈ దీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఎస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఉద్యోగ ఫలితాలను ఉద్యోగ నియమాకాలను విడుదల చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు. స్వార్ధపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం తప్పదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా న్యాయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా వేగవంతం చేయాలని తెలిపారు అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టారాదని తెలిపారు.ఈ యొక్క దీక్ష కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న డప్పు కళాకారుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరి రవి మాదిగ డప్పు కళాకారుల సంఘం మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల శ్రీకాంత్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి ఎల్లయ్య మాదిగ. తిరుమలగిరి మున్సిపాలిటీ ఎమ్మార్పీఎస్ గౌరవ పెద్దలు కందుకూరి రోశయ్య మాదిగ పత్తేపురం నాగార్జున కందుకూరి రమేష్ ఊడుగు శ్రీను పత్తేపురం యాదగిరి పత్తేపురం ప్రభాకర్ పత్తేపురం పరుశరాములు బోడ సోమయ్య బోడ బిక్షపతి కందుకూరి సోమయ్య (డబ్బా ) కందుకూరి మహేష్ కందుకూరి యాదగిరి ఈదులరవి పత్తేపురం వెంకన్న ఉడుగురోహిత్ పల్లెర్ల సురేష్చెరుకు యాదగిరి పాల్గొన్నారు.

# విఓఏ లకు వేతనాలు పెంచాలని ఎమ్మెల్యే

## శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ కు వినతిపత్రం



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 11:**వివోఏ లకు వేతనాలు పెంచాలి. ఐకెపిలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వివో ఏ లకు గౌరవ వేతనాలు పెంచాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే రాగమయి కు వివో ఏలు వినతి పత్రం అందజేశారు. గత 20 సంవత్సరాలుగా సెర్ప్ లో గ్రామ సమాఖ్యలలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు ,బ్యాంకు రుణాలు ,జీవనోపాదుల కొరకు రుణాలు నేరుగా మహిళలకు అందించడంలో సేవలు అందిస్తున్నామని వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని వివోఏలు పేర్కొన్నారు, మంగళవారం మార్కెట్ కమిటీ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మహిళ ఎమ్మెల్యేతో మాట్లాడారు. మహిళల అభివృద్ధికి ప్రతిరోజూ వారికి సంబంధించిన సంక్షేమం పట్ల అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. నేటికీ కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా పాఠశాలకు పిల్లల ఫీజులు, నిత్యవసర ధరలు పెరగడంతో, అరకొర వేతనాలతో జీవనం కొనసాగించలేకపోతున్నామని,మహిళల ఆదాయం పెంచేందుకు శ్రమిస్తున్న ప్పటికీ వారి గౌరవ వేతనాలు పెంచడం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గౌరవ వేతనం నెలకు పదివేలు ఇస్తామని హామీ ఇచ్చిందని అట్టి హామీని అమలు పరచాలని ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ 12వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో ఏ లట ఏఐటీయూసీఊ జిల్లా కన్వీనర్ వేము నాగమణి, ఏఐటీయూసీ కల్లూరు మండలం వివో ఎల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు ,మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు,మండల వివోఏల సంఘం నాయకురాలు జొన్నలగడ్డ కుమారి,ఉబ్బన రమాదేవి ,జి కృష్ణవేణి, వెంకట్రావమ్మ ,అనూష, నాగలక్ష్మి,మెహబూబీ, కళావతి ,జ్యోతి, కళావతి, వివో ఏలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్పందనకు వందనం జూలియన్ రాజు



**మనప్రజాప్రతినిధి//రేణిగుంట:** రేణిగుంట జి.ఎం వీధి సర్వీస్ రోడ్డు వద్దగల సమస్యపై అర్జీ ఇచ్చిన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేయించిన సర్పంచ్ నగేషం కు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. గత వారంలో రోడ్డు సమస్యపై జూలియన్ రాజు పంచాయితీ కార్యదర్శి మనీకి వినతి పత్రం ఇచ్చారు. అందుకు స్పందించిన సర్పంచ్ నగేష్ మంగళవారం కాంక్రీట్తో రోడ్డును స్లోప్ చేసే పనులు చేపట్టారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, హాస్పిటల్ వెళ్లే వాళ్లకు ఇబ్బందికరంగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు వర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ చాలా రోజులుగా సమస్య ఉండడంతో ఈ సమస్యను పంచాయితీ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. రెండు రోడ్లు కలిసే చోట అధికంగా గుంత ఉండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, వాహనదారులు అనేక మంది అనేకసార్లు కింద పడ్డారని తెలిపారు. సమస్యను పరిష్కరించిన సర్పంచుకు మరోసారి స్థానికులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు

**అంగనవాడి టీచర్ ఆరోగ్యాన్ని కాపాడవలసింది ప్రభుత్వ బాధ్యతే...**

**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**పిచ్చాటూరు అంగన్వాడి టీచర్, మండల మాజీ అంగన్వాడి సంఘం అధ్యక్షురాలు వాణిశ్రీ బ్రెయిన్ స్ట్రోక్‌తో చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతోంది. అంగన్వాడి రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు తమ కోర్కెలను సాధించుకోవాలని ధర్నా నిమిత్తం ఆదివారం రాత్రి బయలుదేరి సోమవారానికి సహా ఉద్యోగులతో కలిసి వాణిశ్రీ విజయవాడ చేరుకున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ధర్నా చేపట్టడానికి అలంకార్ ప్రాంగణానికి వెళ్తున్న సమయంలో హఠాత్తుగా వాణిశ్రీ కుప్పకూలి స్పృహ కోల్పోయింది. వెంటనే ఆమెతో ఉన్న తోటి ఉద్యోగులు హుటాహుటిన విజయవాడలోని ఆంధ్ర హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వాణిశ్రీని తరలించారు. వాణిశ్రీని పరిశీలించిన వైద్యులు ఆమెకు చిన్న మెదడు చిట్లిపోయి మెదడులో రక్తం గడ్డ కట్టినట్లు (బ్రెయిన్ స్ట్రోక్) నిర్ధారించారు. కనీసం





24 గంటలు గడిస్తే గాని వాణిశ్రీ ప్రాణాలకు గ్యారెంటీ చెప్పలేమని వైద్యులు తెలిపినట్లు సహా ఉద్యోగులు వెల్లడించారు. ప్రస్తుతం వాణిశ్రీ కి వెంటిలేటర్ పై చికిత్సను అందిస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. అంగన్వాడి కార్యకర్తల సంఘం మండల నాయకురాలైన వాణిశ్రీ ఆరోగ్య పరిస్థితి పై తోటి అంగన్వాడి





కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి కార్యకర్త వాణిశ్రీ కి మెరుగైన వైద్యం అందించాలని, ఆమె త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులు, తోటి అంగన్వాడి కార్యకర్తలు దేవుళ్లకు ప్రార్థనలు చేస్తున్నారు.

# జ్యోతిష్యం పేరుతో మోసం

**జ్యోతిష్యం పేరుతో డబ్బులు తీసుకొని మోసం చేసిన నిందితున్ని అరెస్టు చేసిన మద్దూర్ పోలీసులు**

**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామానికి చెందిన ధర్మోజీ నారాయణ చారి అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. జీటీవీ చూస్తుండగా కింద జ్యోతిష్యం చెప్పబడును అని ఒక ఫోన్ నెంబర్ కింద స్క్రోలింగ్ వచ్చింది. ఆ స్క్రోలింగ్ గమనించినటువంటి నారాయణ చారి తనకి ఇంట్లో ఇబ్బందులు ఉన్నాయి మనశ్శాంతి ఉండట్లేదు, ఇవన్నీ జ్యోతిషం చెప్పించుకుంటే పోతాయని అతని నమ్మి ఆ నెంబరు కాల్ కాల్ చేయగానే దక్షిణపు శివయ్య అనే నిందితుడు పూజలు చేసి మంచి చేస్తా అని చెప్పగానే అది నమ్మిన బాధితుడు నిందితుడు పూజారి చెప్పిన విధంగా మొదట యాభై వేల రూపాయలు అతని ఇచ్చిన అకౌంట్ కు డిపాజిట్ చేయడం జరిగింది. తర్వాత మళ్ళీ ఒక వారం రోజుల తర్వాత పై నిందితుడు పూజారి ఫోన్ చేసి డబ్బులు సరిపోలేదు పూజ సగంలో ఉంది పూర్తి కావాలంటే ఇంకొక యాభై వేల రూపాయలు కావాలంటే



ఇతను మిగతా యాభై వేలు కూడా పంపించాడు తర్వాత మళ్ళీ ఇంకొక వారం రోజుల తర్వాత మళ్లీ ఫోన్ చేసి ఇంకా డబ్బులు కావాలి ఇంకా ఎక్కువ డబ్బులు కావాలి పూజ పూర్తిగా అవ్వాలి లేకపోతే మీకు చెడు జరుగుతుంది అని ఇతనికి చెప్పటం వల్ల ఇతను ఆ మాటలు నమ్మి ఆ మాయమాటలవల్ల అనుమానం వచ్చి, ఇప్పటికే లక్ష రూపాయలు ఇచ్చాను అప్పుచేసి ఇంకా తన దగ్గర డబ్బులు లేవు ఏం చేయాలి అని ఆలోచించ మోసానికి గురి అయినానని గ్రహించి పోలీసు వారు చేసే ప్రచారాన్ని గమనించి 1930 అనే నెంబర్ కాల్ చేసి నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్లో అతను రిపోర్టు చేయడం జరిగింది. నారాయణ దగ్గర పిటిషన్ తీసుకొని సైబర్ క్రైమ్ ప్రకారంగా కేసు నమోదు చేసి పరిశోధన చేస్తుండగా, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పై నిందితున్ని ఈరోజు అదుపులోకి తీసుకొని విచారించగా జాతకాల పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నానని ఒప్పుకున్నాడు. నేరస్థుని వద్ద ఉన్న సెల్ ఫోన్ సీజ్ చేసి నిందితుని వద్దనుండి బాధితుడికి లక్ష రూపాయలు రిఫండ్ చేయడం జరిగింది, నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కి పంపించడం జరిగింది. ప్రజలందరూ అప్రమత్తంగా వుండాలని, ఇలాంటి సంఘటనలు మీకు ఎవరైనా చేస్తే 1930 నెంబర్ కు ఫోన్ చేసి సైబర్ క్రైమ్ లో రిపోర్ట్ చేయాల్సిందిగా చేర్యాల సీఐ శ్రీను తెలిపారు.

# ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి వినతిపత్రం అందజేసిన పిఎస్ సిడబ్ల్యూయు-టియుసిఐ

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 11:**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి అని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధం ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి వినతి పత్రం అందజేసారు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్, అనంతరం ఎమ్మెల్యే కి వివరిస్తూ, సింగరేణిలో 11 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదు అన్నారు. సింగరేణిలో ఒక పర్మినెంట్ కార్మికుడుకు ఇచ్చే జీతంతో పదిమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. సింగరేణిలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నారని ఈ కార్మికులకు తక్కువ జీతాలు ఇవ్వడం



వల్లనే సింగరేణికి లాభాలు వస్తున్నాయని అన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు పచ్చడి మెతుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యం పెద్దపెద్ద నినాదాలు ఇస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రాక్టు కార్మికులకు 30% ఫిట్మెంట్ ఇచ్చిందన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఇది వర్తించలేదన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జీతాలు పెంచుతానని మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. 14 నెలలు దాటినా కార్మికుల వేతనాలు పెంచకపోవడం బాధాకరమని అన్నారు. ఈనెల 12 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో కార్మికుల జీతాలు పెంచే విధంగా కోల్ బెల్ట్ లో ఉన్న ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.

# కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులు

**ఎస్సై శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేత**
**కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు ఎన్నిసార్లు కలిసిన ఫలితం లేదు**
**కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులు**
**రాస్తారోఖో చేయడానికి ముందస్తు అనుమతి కోరిన బిఆరెస్ శ్రేణులు**

**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**సాగు నీళ్ల కోసం రైతుల కష్టాలు, ఎండుతున్న పంటలను చూస్తూ కూడా ఏ మాత్రం చలనం లేకుండా మొద్దు నిద్ర పోతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ, పంటలు ఎండిపోతు కన్నీల్లు పెట్టుకుంటున్న రైతుల పక్షాన నిలబడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మేల్కొలుపెందుకు ఈ నెల13వ తేదీన రాజీవ్ రహదారి పైన సామరస్య పూర్వకంగా రాస్తా రోఖో నిర్వహించుకోవడం కోసం ముందస్తు అనుమతి ఇవ్వాలంటూ కుకునూర్ పల్లి ఎస్సై శ్రీనివాస్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు బిఆరెస్ నాయకులతో కలిసి మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి ర్యాగల దుర్గయ్య. అనంతరం వారు మాట్లాడుతూ ఎండలు ముదిరి భూగర్భ జలాలు అడగంటి పోతున్నందున పొట్ట దశలో ఉన్న వరి పంటలు ఎండిపోతున్నాయని, ఆరుగాలం కష్టపడ్డ రైతులు బోరున విలపిస్తున్నారని. ఇప్పటికైనా తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి డి4 కెనాల్ ద్వారా కొండపాక మండలానికి చెందిన 11 గ్రామాల్లోని చెరువులో నింపుతే సుమారు 7000 ఎకరాల పంట పొలాలను కాపాడి రైతులను ఆదుకోవచ్చు అన్నారు. ఈ విషయంలో తపాస్ పల్లి రిజర్వాయర్ ఇరిగేషన్ అధికారులను, కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు ఎన్నిసార్లు కలిసినాగాని



ప్రతిఫలం లేకుండా పోయిందని, అసలు రైతుల గోస పట్టించుకున్న నాధుడే కరువయ్యారని, అందుకోసమే రైతులతో కలిసి సాగు నీళ్ల కోసం రాస్తారోకో చేసి ప్రభుత్వానికి నిరసన తెలుపడానికి పూనుకున్నామన్నారు. ఈ నిరసనలో భాగంగ మండల వ్యాప్తంగా రైతులందరూ పాల్గొని రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతుబంధు సమితి నాయకులు దొమ్మాట మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ , పిడిశెట్టి శ్రీనివాస్, మల్లమారి రవీందర్, బిఆరెస్ పార్టీ నాయకులు లాడే ముత్యం, కోడెల మల్లేశం, సున్నం భాస్కర్, పెరుగు ఆంజనేయులు, స్వామి,సాదు పల్లి కనకసేన గౌడ్, చిక్కుడు బాను, ఆరెళ్ళ అఖిల్ గౌడ్, గాధగోన్ని రాకేష్ గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి శంకర్ నాయక్ విజయశాంతి లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేయడం బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక: శీలం



**కల్లూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 11:**బడుగు బలహీనవర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక ముగ్గురు ఎమ్మెల్సీల నియామకమని కల్లూరు మండల కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మ రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ వర్గం నుండి అద్దంకి దయాకర్ ఎస్టీ వర్గం నుండి శంకర్ నాయక్ బీసీ వర్గం నుండి సినీనటి విజయశాంతిలను ఎంపిక చేయడంలో పార్టీ విధేయతకు కూడా పెద్దపీట వేశారని అందుకే సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే విధానాన్ని అవలంభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎంపికకు కృషిచేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెట్టుబడి పెట్టి వరి పంటలు ఎండిపోతున్న ఆవేదనలో రైతులు

**వరి పంటలను పరిశీలించిన రాధిక**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**వరి పంటకు సాగునీరు అందక కొండపాక మండలంలో వివిధ గ్రామాల్లో అనేక ఎకరాల్లో వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నామన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాల మేరకు ఎండిపోతున్న వరి పంటలను మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ ఆధ్వర్యంలో పంట పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని రాధిక హాజరై పంటలను పరిశీలించుతూ రైతులతో మాట్లాడారు, ఎండిపోతున్న పంటల వివరాల నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.ం

## ఎస్ ఎస్ సి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందించిన తాళ్లూరి పౌండేషన్!

**ఉన్నత ఆశయాలకు చిరునామా శివసాయి!**



**వేంసూరు,మార్చి11, మన ప్రజాప్రతినిధి న్యూస్:-** ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి (ఎస్ ఎస్ సి)చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన తాళ్లూరి శివసాయి పౌండేషన్ నిర్వాహకులు తాళ్లూరి రామారావు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పరీక్షా సామాగ్రి అయిన పెన్నులు,పెన్సిల్స్, స్కెల్ ,ఏరే జర్ లు,అల్పాహారం లు 40 మంది విద్యార్థులకు ఉచితంగా బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శీలం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు దొడ్డా వెంకట కృష్ణారెడ్డి,ఎస్.ఎఫ్.ఐ.మాజీ నాయకులు మల్లూరు చంద్రశేఖర్,పెద్దలు ఒగ్గు చిన్న పకీరారెడ్డి,మారోజు సురేష్,దొడ్డా చెన్నకేశవరెడ్డి, గాదె శ్రీనివాసరావు లు మాట్లాడుతూ శివసాయి ఇదే పాఠశాలలో చదువుకొని త్రిపుల్ ఐ.టి. లో సీటు పొంది సివిల్ ఇంజనీర్ గా ఏదిగాడని అనంతరం కరోనా కాటుకు బలి అయ్యాడని తెలిపారు. జీవించి ఉన్న కాలంలో సేవా కార్యక్రమాలు చేసేవాడని అన్నారు. శివసాయి ను ఆదర్శంగా తీసుకుని రానున్న కామన్ పరీక్షలలో జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉన్నత ఆశయాలకు చిరునామా శివసాయి అని కొనియాడారు. సెల్ ఫోన్ లను అవసరానికి మించి వాడవద్దని అలా వాడటం వల్ల కంటి చూపు మందగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో:- తాళ్లూరి నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాలంకి శ్రీనివాసరెడ్డి,సుంకర వెంకటనరసయ్య,పాలా లక్ష్మి, ఐ.వెంకటేశ్వరరావు,జి.బాబు,బి.శ్రీ యేసు,జుబ్బూరు రాఘవులు,జి. రవి,కె వెంకటేశ్వరరావు, ఏమ్.వి.నరసారెడ్డి,బీమిరెడ్డి సుధాకర్ రెడ్డి,బి.కృష్ణమోహన్,జి.నగేష్ లు పాల్గొన్నారు.